శంకరపట్నం మండల కేంద్రంలో..

చిగురుమామిడి: చిన్నముల‌కనూరులో..

మానకొండూర్ మండల కేంద్రంలో..

తిమ్మాపూర్ రూరల్: మన్నెంపల్లిలో..

తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై
పెల్లుబికిన నిరసన

జిల్లా వ్యాప్తంగా విగ్రహాలకు బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

హుజూరాబాద్ రూరల్: పెద్దపాపయ్యపల్లిలో

మానకొండూర్/హుజూరాబాద్ టౌన్/రూరల్/ శంకరపట్నం/సైదాపూర్/చిగురుమామిడి/తిమ్మాపూర్ రూరల్/ చొప్పదండి/కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 10: తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగాయి. జిల్లా వ్యాప్తంగా పూర్వ తెలంగాణ తల్లి చిత్రపటాలు, విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసించారు. నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట శాతవాహన జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ బీఆర్ఎస్వీ నాయకుడు చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చెందబోయిన సాయిరెడ్డి, నైతం మహేశ్, నైతం సాయి కృష్ణ, శివపవన్, ఉమర్, అనూప్‌రెడ్డి, రాకేశ్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక పల్లెమీద చౌరస్తావద్ద తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేయగా, కార్యక్రమంలో నాయకులు గడ్డం నాగరాజు, రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, దండబోయిన శేఖర్, రాచకట్ల వెంకటస్వామి, గడ్డం సంపత్, నామాల శ్రీనివాస్, కముటం సంపత్, చుక్కారెడ్డి, గంజి శ్రీనివాస్, బోడ రాజశేఖర్, దండు రాములు, పిండి సందీప్, మల్లేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఇరుమల్ల రాణీసురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంగెం ఐలయ్య, రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలోని తెలంగాణ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్య ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కత్తుల రాజు, పోరెడ్డి దయాకర్ రెడ్డి, పోసి శ్రీనివాస్, కట్ట భాస్కర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద పూర్వ తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేయగా, కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, మాజీ జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మోత్కూరి సమ్మయ్య, పల్లె సంజీవరెడ్డి, కోండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య, మేకల కుమార్, పార్థసారథి, గొడిశాల తిరుపతి, శ్యాంరావు, గూల్ల రమేశ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెలిమెల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు రమేశ్, శ్రీనివాస్, ఓదెలు, రవీందర్‌గౌడ్, సతీశ్, రజినీకాంత్, రాజేందర్‌సింగ్, మహిపాల్‌సింగ్, ఆనంద్, జయపాల్, నిఖిల్, యాదగిరి, మణికంఠ, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు. చిగురుమామిడి మండలం చిన్న ముల‌కనూరు గ్రామంలోని బస్టాండ్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల నాయకులు ఆకవరం శివప్రసాద్, బెజ్జంకి రాంబాబు, దుడ్డేల లక్ష్మీనారాయణ, పెసరి రాజేశం, మాజీ సర్పంచులు సన్నీల్ల వెంకటేశం, భోయిని శ్రీనివాస్, ముప్పిడి నరసింహారెడ్డి, గ్రామాధ్యక్షులు నాయకులు గీట్ల తిరుపతి రెడ్డి, బోయిని రమేశ్, నాగేల్లి రాజిరెడ్డి, బరిగేల సదానందం, ముప్పిడి రాజిరెడ్డి, సారంగం, ఐలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్ గౌడ్, నాయకులు బేతి శ్రీనివాస్ రెడ్డి, బుడిగె పరశురాములు, తోట మధు, పాశం అశోక్ రెడ్డి, మున్నూరి గోవింద రావు, పోతురాజు దేవేందర్, వెంకటయ్య పాల్గొన్నారు. చొప్పదండిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్‌కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి నాయకులు నలుమాచు రామకృష్ణ, మాచర్ల వినయ్‌కుమార్, బందారపు అజయ్‌కుమార్, మాడూరి శ్రీనివాస్, కొత్తపల్లి లక్ష్మణ్, గొగులకొండ శ్రీనివాస్, మధు, రాజేశం పాల్గొన్నారు. రామడుగు మండలం వెలిచాలలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కాగా, మండలంలోని తిర్మలాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్షీరాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రామడుగు మండలం వెలిచాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు

నగరంలో క్షీరాభిషేకం చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్

హుజూరాబాద్ పట్టణంలో

సైదాపూర్‌లో..

నగరంలో శాతవాహన యూనివర్సిటీ ఎదుట

‘దగాపడ్డ కళాకారుల డప్పుల మోత’ పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్10: ఈనెల 12,13 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు కళాకారులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక హామీ అమలు చేయడం మరిచిందని దుయ్యబట్టారు. సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు పెంచి కళాకారులను ఆదుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇక్కడ కవి, గాయకులు నేర్నాల కిశోర్ బృందం, కొరియోగ్రాఫర్ గిన్నారపు శాంతి రాజ్, నమిండ్ల రాజేశ్వరరావు, మోరే మధు, జంగ అనిల్ కుమార్, ములుగు నవీన్, పోతారం సంజీవ్, దానంపల్లి స్వామి, లంక దాసరి కళ్యాణ్, అంతడుపుల ప్రభాకర్ ఉన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

చొప్పదండి, డిసెంబర్ 10: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండి పట్టణానికి చెందిన బీమానాథిని సరస్వతి- వెంకటనర్సయ్య దంపతుల కుమారుడు రాజు, కుటుంబ సభ్యులు రూ.18,018 విరాళం ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు మునిగాల సుధాకర్, ఐట్ల మల్లేశం, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

గంగాధర, డిసెంబర్ 10: బీఆర్ఎస్ నాయకుడు పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి రాగా, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు మంగళవారం పరామర్శించారు. శస్త్ర చికిత్స చేయించుకోవడానికి గల కారణాలను తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు గునుకొండ బాబు, పడితెపెల్లి కిషన్ ఉన్నారు.

హైనా దాడిలో దుడ్డె మృతి

చిగురుమామిడి, డిసెంబర్ 10: సుందరగిరి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి హైనా దాడిలో దుడ్డె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు గైని చంద్రమౌళి సోమవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద పాకలో పశువులను కట్టి, రోజువారీ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లారు. మంగళవారం వేకువజామున పాలు పితకడానికి వచ్చిన రైతు.. దూడను గుర్తు తెలియని మృగం చంపి తిన్న ఆనవాళ్లను చూసి భయాందోళనకు గురయ్యారు. చంద్రమౌళి ఇచ్చిన సమాచారం మేరకు, బీట్ ఆఫీసర్ సమీనా పర్వీన్ ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. హైనా దాడి కారణంగానే దూడ మృతి చెందినట్లు బీట్ ఆఫీసర్ ధ్రువీకరించారు. దూడను కోల్పోయిన రైతు చంద్రమౌళికి ప్రభుత్వ సాయం అందించేందుకు కృషి చేస్తామని బీట్ ఆఫీసర్ తెలిపారు.

అధికారులు మంతనాల్లో.. విద్యార్థులు పనుల్లో!

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 10: నగునూర్ గ్రామంలో సీఎం కప్ గ్రామ స్థాయి క్రీడల ఏర్పాట్లలో విద్యార్థులను పనులకు పురమాయించడం విమర్శలకు తావిచ్చింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం ఖోఖో పోల్స్ పాతించడం, ఖోఖో క్రీడ కోర్టుకు సున్నం, మట్టిని మోయించడం, కోర్టు సున్నం గీతలు వేయించడం లాంటి అనేక పనులు విద్యార్థులతో చేయిస్తున్నప్పటికీ, అక్కడే కుర్చీల్లో కూర్చొని మంతనాలు జరుపుతున్న మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం స్థానికులను విస్మయ పరిచింది.

ఆశ కార్యకర్తల నిరసన

రామడుగు, డిసెంబర్ 10: తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేందుకు వెళ్లిన ఆశ కార్యకర్తలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించడంపై రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆశ కార్యకర్తలతో అనుచితంగా వ్యవహరించిన పోలీసులను తక్షణమే ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో రామడుగు, గుండి గోపాల్‌రావుపేట పీహెసీ ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సైదాపూర్, డిసెంబర్ 10: మండలం నుంచి చలో అసెంబ్లీ

సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆశ కార్యకర్తలు

కార్యక్రమానికి తరలివెళ్తున్న 31మంది ఆశ కార్యకర్తలను సైదాపూర్ బస్టాండ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ప్రభుత్వ భవనాల్లోనే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

కలెక్టరేట్, డిసెంబర్ 10 : పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తెలిపారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేనిపక్షంలో రాజకీయ నేపథ్యంలేని ప్రైవేటు భవనాలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జీపీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పలు రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని 15 మండలాల పరిధిలో 5,35,246 మంది ఓటర్లుండగా, వీరిలో 2,60,889 మంది పురుషులు, 2,74,346 మంది స్త్రీలు ఉన్నట్లు పేర్కొన్నారు. 323 జీపీలకు గానూ 320 గ్రామాల్లో 3వేల వార్డులున్నట్లు చెప్పారు. 3026 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 650 మంది ఓటర్లు దాటిన ప్రతి గ్రామంలో అదనపు పోలింగ్ కేంద్రం ఉంటుందని, చింతకుంట, బొమ్మకల్ గ్రామాల్లోని వార్డుల్లో అదనపు పీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను డీపీవో రవీందర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఆర్‌వో బి.వెంకటేశ్వర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సత్తినేని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, మిల్కూరి వాసుదేవరెడ్డి, కల్లపల్లి రాజేందర్, మహ్మద్ అఖిల్ ఫిరోజ్, కళ్యాడపు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

వీణవంక, డిసెంబర్ 10: విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఐఈవో మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పించే ఉచిత విద్య సదుపాయాలను వినియోగించుకోవాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, లైబ్రేరియన్ రామ్మోహన్, అధ్యాపకులు భాస్కర్, కత్తెర శాల, శోభన్‌బాబు, జైపాల్‌రెడ్డి, కల్పన, సుమలత, కరుణ తదితరులు పాల్గొన్నారు.

‘పాఠశాల భవనాన్ని ఖాళీ చేయాలి’

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్10: పట్టణంలోని గాంధీనగర్‌లో గల పాఠశాల భవనాన్ని ఖాళీ చేయాలని విశ్వప్రగతి పాఠశాల యాజమాన్యాన్ని మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ ఆదేశించారు. ఇటీవల భవనాన్ని ఖాళీ చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వగా, యాజమాన్యం రెండు రోజుల గడువు కోరుతూ.. జిల్లా విద్యాధికారి వద్ద అనుమతి తీసుకున్నది. ఈ గడువు ఈనెల 11న ముగియడంతో వెంటనే ఖాళీ చేయాలని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూసుకోవాలని మండల విద్యాధికారి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.

డీఈ(టెక్నికల్)కి ఎస్ఈగా పదోన్నతి

ముకరంపుర, డిసెంబర్ 10: ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)కరీంనగర్ సర్కిల్ డీఈ(టెక్నికల్)కి ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల సెస్‌లో డిప్యుటేషన్‌పై ఏడాది పాటు పని చేయాలని పోస్టింగ్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రుణమాఫీ కోసం అడిషనల్ కలెక్టర్‌కు వినతి

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 10: చెర్లభూత్కూర్ గ్రామంలో కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని, మిగతా 60శాతం మందికి వచ్చే 5వ విడుతలో మాఫీ చేయాలని రైతులు మంగళవారం జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌కు వినతి పత్రం అందించారు. దాదాపు రెండు వందల మంది రైతుల నుంచి సేకరించిన సంతకాల ప్రతులను వినతి పత్రానికి జత చేశారు. కార్యక్రమంలో దబ్బెట రమణారెడ్డి, పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కూర శ్యాంసుందర్‌రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట, డిసెంబర్ 10: వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. పట్టణ సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర్లపల్లి గ్రామ శివారులోని బుడగ జంగాల కాలనీలో సుల్తానాబాద్‌కు చెందిన చింతల రామస్వామి అనే వ్యక్తి ఓ ప్లాస్టిక్ డేరా వేసుకుని పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్నాడు. అందులో నిల్వ చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు డేరాలో తనిఖీలు చేశారు. తనిఖీల్లో 23 క్వింటాళ్ల 50 కిలోల రేషన్ బియ్యం కనిపించగా, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఇసుక తరలిస్తున్న ఇద్దరిపై కేసు

వీణవంక, డిసెంబర్ 10: మానేరువాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వల్భాపూర్ గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆయా ట్రాక్టర్ల యజమానులు జాన అరవింద్, కేశవేణి వెంకటేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఒంటరి మహిళ ఇంట్లో దొంగతనం

శంకరపట్నం, డిసెంబర్ 10: తను ఇంట్లో లేని సమయంలో ఇంట్లో దొంగలు దూరి బంగారం, నగదు ఎత్తుకెళ్లారని ఓ ఒంటరి మహిళ కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె కథనం ప్రకారం.. అర్కండ్ల గ్రామానికి చెందిన ఒంటరి మహిళ నేదురు ఐలమ్మ సోమవారం తన పుట్టిళ్లు గర్లపల్లికి వెళ్లింది. మంగళవారం ఉదయం తిరిగి వచ్చే సరికి బాత్ రూం గోడ కూల్చి ఉంది. దుండగులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి దూరి ఇంట్లో భద్రపరిచిన పుస్తెల తాడు, రూ.74 వేల నగదును దోచుకెళ్లారు. ఆ మహిళకు అదే గ్రామానికి చెందిన ఓ కుటుంబంతో కొంత కాలంగా మనస్పర్థలు ఉండగా, ఇది వారి పనే అయి ఉంటుందనే అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది.

ఆడబిడ్డలకు అండగా నిలుస్తా: ఎమ్మెల్యే సత్యం


లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, డిసెంబర్10 : చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఆడబిడ్డకు అండగా నిలిచి, తోబుట్టువులా ఆదుకుంటానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. రామడుగు మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది ఆడబిడ్డలకు 20లక్షల 23వేల 20 రూపాయల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.17లక్షల 53వేల 5వందల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. అంతకుముందు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సీఎంకప్ క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కొక్కెరకుంట వింజో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, గోపాల్‌రావుపేట ఏఎంసీ చైర్‌పర్సన్ బొమ్మ రవేణి తిరుమల, అల్గి చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈవో అంబటి వేణుకుమార్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

గంగాధర, డిసెంబర్ 10: చొప్పదండి నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేసి ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు పోటీలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వినయ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, వైస్ చైర్మన్లు వేముల భాస్కర్, తోట కరుణాకర్, పార్టీ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు సత్తు కనకయ్య, గుజ్జుల బాపురెడ్డి, వేముల అంజి, బూరుగు గంగన్న, దుబ్బాసి బుచ్చయ్య, రోమాల రమేశ్, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, పెంచాల చందు పాల్గొన్నారు.

చెస్ పతక విజేతలను అభినందించిన సీపీ

క్రీడాకారులను అభినందిస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

కొత్తపల్లి, డిసెంబర్ 10 : చదరంగ క్రీడలో జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన జిల్లా చదరంగ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తన కార్యాలయంలో అభినందించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో జరిగిన 68వ జాతీయస్థాయి పాఠశాలల అండర్-17 చెస్ పోటీల్లో సుప్రీత్ రజత పతకం గెలుపొందగా, సింగపూర్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-16 స్కూల్ గేమ్స్‌లో మేఘసంహిత కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా క్రీడాకారులను సీపీ అభినందించి మాట్లాడారు. ఇటీవల వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. అర్జున్, గుకేష్, ప్రజ్ఞానంద ప్రపంచ చాంపియన్‌లుగా నిలుస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రపంచ స్థాయికి ఎదుగాలని సూచించారు. అలాగే జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా తీర్చిదిద్దిన జీనీయస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోచ్ కంకటి అనూప్‌కుమార్‌ను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సుప్రీత్ తల్లిదండ్రులు కేశవేణి స్వరూపా మహేందర్, మేఘసంహిత తల్లిదండ్రులు శ్రీలతా చక్రవర్తి, అకాడమీ కోచ్‌లు అనూష్, అభిరామ్, సృజన్, తరుణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి

చిగురుమామిడి, డిసెంబర్ 10: పేద ప్రజల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేశ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీల్లోని పేదలకు విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి అందించాలనే డిమాండ్లతో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్ల నరేశ్ మాట్లాడుతూ, ఈ ఐదు డిమాండ్లపై ప్రభుత్వం స్పందించేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. రిలే నిరాహార దీక్షలకు నాయీ బ్రాహ్మణ సంఘం మండల కోశాధికారి నీలికొండ భిక్షపతి, పలువురు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లాల నవీన్, జిల్లాల సురేశ్, ఏనగందుల అనిల్ కుమార్, మాతంగి అనిల్, మేకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో ముగిసిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు

కొత్తపల్లి, డిసెంబర్ 10: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్‌లో రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-14 నెట్‌బాల్ ఎంపిక పోటీలు ముగిశాయి. జిల్లా విద్యాధికారి సీహెచ్‌వీ జనార్దన్‌రావు, డీవైఎస్‌వో వి. శ్రీనివాస్‌గౌడ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి మంగళవారం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. పలు జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరుకాగా, బాలుర విభాగంలో కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులు మొదటిస్థానం, మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు 2వ స్థానం, ఖమ్మ